# ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

## ప్రాంతీయ వార్తా విభాగం

## ప్రాంతీయ వార్తలు

తేదీ: 04.10.2023 సమయం 18.10 గంటలు

### ముఖ్యాంశాలు

1. జాతీయ పసుపు బోర్డు ఏర్పాటుకు ప్రభుత్వం ఈరోజు నోటిఫికేషన్ జారీ చేసింది.
2. తెలంగాణాలో సమ్మక సారక్క గిరిజన విశ్వవిద్యాలయం ఏర్పాటుకి కేంద్ర ప్రభుత్వం కేంద్రీయ విశ్వవిద్యాలయాల చట్టాన్ని సవరించింది.
3. ఈనెల 16వ తేదీన వరంగల్ లో జరిగే ఒక బహిరంగ సభలో ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు భారత రాష్ట్ర సమితి ఎన్నికల మేనిఫెస్టోని ప్రకటిస్తారని ఆరోగ్య ఆర్థిక శాఖ మంత్రి హరీష్ రావు తెలియజేశారు.
4. కష్టమర్లకు బ్యాంకింగ్ సేవలను మరింత తేలికగా అందుబాటులోకి తెచ్చేందుకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఈరోజు మొబైల్ హ్యాండ్ హెల్డ్ డివైస్ను ప్రవేశపెట్టింది.

**TURMERIC BOARD** దేశంలో పసుపు, పసుపు ఉత్పత్తుల అభివృద్ధి పెరుగుదలపై దృష్టి కేంద్రీకరించేందుకు జాతీయ పసుపు బోర్డు ఏర్పాటుకు ప్రభుత్వం ఈరోజు నోటిఫికేషన్ జారీ చేసింది. పసుపు సంబంధిత వ్యవహారాల పైన నాయకత్వం అందించి స్పైసెస్ బోర్డ్ ఇతర ప్రభుత్వ సంస్థలతో పసుపు అభివృద్ధికి జరుగుతున్న ప్రయత్నాలను మరింత ముమ్మరం చేసేందుకు సమన్వయం పెంచేందుకు ఈ బోర్డ్ పనిచేస్తుంది న్యూఢిల్లీలో విలేకరులతో మాట్లాడుతూ కేంద్ర సాంస్కృతిక పర్యాటక శాఖ మంత్రి కిషన్ రెడ్డి మన దేశం అతిపెద్ద పసుపు ఉత్పత్తిదారని 30కి పైగా రకాల పసుపు మనదేశంలో పెరుగుతుందని దేశంలో 20 రాష్ట్రాల్లో పసుపు సాగు జరుగుతుందని తెలియజేశారు. మహారాష్ట్ర, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల్లో ప్రధానంగా పసుపు ఉత్పత్తి జరుగుతుంది.

NSD

**CABINET :** పీఎం ఉజ్వల స్కీమ్ కింద గ్యాస్ సిలిండర్ కనెక్షన్ తీసుకున్న వారికి మరో 100 రూపాయల సబ్సిడీ ఇవ్వాలని నిర్ణయించింది. దీంతో మొత్తం సబ్సిడీ 300ల రూపాయలకు చేరనుంది. కేంద్ర మంత్రి వర్గం ఈ రోజు ఈ కీలక నిర్ణయం తీసుకుంది. న్యూఢిల్లీలో విలేఖరులకు కాబినెట్ నిర్ణయాలు తెలియచేస్తూ సమాయహకర ప్రసార శాఖల మంత్రి అనురాగ్ సింగ్ ఠాకూర్ LPG సబ్సిడి ని ప్రస్తుతం ఉన్న సిలిండర్ కి 200

రూపాయల నుంచి 300 రూపాయలకు పెంచినట్లు చెప్పారు. 1956 అంతర్ రాష్ట్ర నాడీ జలాల వివాద పరిష్కార చట్టం కింద కృష్ణా నదీ జలాల రెండో తీర్పు సంఘం విధివిధానాలను కూడా కాబినెట్ ఆమోదించింది. తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ మధ్య నదీ జలాల పంపకానికి సంబంధించిన వివాదాలను ఈ ట్రిబ్యునల్ పరిష్కరిస్తుంది, ఈ వివాద పరిష్కారంతో రెండు రాష్ట్రాలలో అభివృద్ధికి కొత్త మార్గాలు తెరుచుకుంటాయని ఆయన అన్నారు. తెలంగాణలో సమక్క సారాలక్కా గిరిజన విశ్వవిద్యాలయం ఏర్పాటుకి సంబంధించి 2009 కేంద్రీయ విశ్వవిద్యాలయాల చట్టానికి సవరణని కూడా కేంద్ర కేబినెట్ ఆమోదించింది. 889 కోట్ల రూపాయల ఖర్చుతో ములుగు జిల్లాలో ఈ విశ్వవిద్యాలయం ఏర్పాటు చేస్తారు. రాష్ట్రంలో ఉన్నత విద్యా నాణ్యతను మెరుగుపరిచి విద్య అవకాశాలను అందుబాటులోకి తీసుకురావడంతో పాటు గిరిజన కళలు సంస్కృతి సాంప్రదాయ విజ్ఞాన వ్యవస్థలలో పరిశోధనలు, శిక్షణకు దోహదం చేసేందుకు అత్యాధునిక అత్యున్నత విజ్ఞానాన్ని పెంపొందించేందుకు ఈ విశ్వవిద్యాలయం తోడ్పడుతుంది. దీనివల్ల రాష్ట్రంలో గిరిజన జనాభాకు ప్రయోజనం కలగనుంది. ఈ సందర్భంగా మాట్లాడుతూ సాంస్కృతిక శాఖ మంత్రి కిషన్ రెడ్డి , జాతీయ పసుపు బోర్డ్ ఏర్పాటుకి ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసిందనీ, పసుపూ బోర్డ్, పసుపు వినియోగం, వాడకం గురించి అవగాహన పెంచి, భౌగోళికంగా కొత్త మార్కెట్ల ఏర్పాటుకు, ఎగుమతుల పెంపునకు దోహదం చేస్తుందని చెప్పారు. తెలంగాణ పసుపు రైతుల డిమాండ్ ని ఈ బోర్డ్ ఏర్పాటు తీరుస్తుందని కిషన్ రెడ్డి అన్నారు.

NSD

**HARISH:** ఈనెల 16వ తేదీన వరంగల్ లో జరిగే ఒక బహిరంగ సభలో ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు భారత రాష్ట్ర సమితి ఎన్నికల మేనిఫెస్టోని ప్రకటిస్తారని ఆరోగ్య ఆర్థిక శాఖ మంత్రి హరీష్ రావు తెలియజేశారు తెలంగాణలో బి.ఆర్.ఎస్ విజయం తథ్యమని విశ్వాసం వ్యక్తం చేస్తూ హరీష్ రావు మేనిఫెస్టో ప్రతిపక్షాలను చిత్తు చేస్తుందని చెప్పారు. వికారాబాద్ జిల్లాలోని కొడంగల్ లో ఈరోజు అనేక అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న అనంతరం ఆయన మాట్లాడారు. కొసిగి కొడంగల్ నియోజకవర్గం లో 50 పడకల ప్రభుత్వ ఆసుపత్రి ఆయన ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ గత ప్రభుత్వాల వివక్ష కారణంగా వెనుకబడి ఉన్న ఈ ప్రాంతంలో ఇప్పుడు పూర్తి స్థాయిలో అభివృద్ధి జరుగుతోందని చెప్పారు. నారాయణపేట జిల్లా మక్తల్ లో 150 పడకల ప్రభుత్వ ఆసుపత్రికి ఆయన శంకుస్థాపన చేశారు.

STRINGER, VKB

**BREAK FAST:** రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఎల్లుండి నుంచి ముఖ్యమంత్రి అల్పాహార పథకం ప్రారంభమవుతుందని, ముఖ్యమంత్రి చంద్రశేఖరరావు రంగారెడ్డి జిల్లాలో ఈ పథకాన్ని ప్రారంభిస్తారని ప్రభుత్వ

ప్రధాన కార్యదర్శి శాంతికుమారి చెప్పారు. జిల్లాల్లో స్థానిక ప్రజా ప్రతినిధుకు ఈ కార్యక్రమాన్ని అదే సమయంలో ప్రారంభిస్తారు. ఈ పథకం సన్నద్ధత గురించి అన్ని జిల్లాల కలెక్టర్లతో సమీక్షా సమావేశం నిర్వహించిన ప్రభుత్వ ప్రధానకార్యదర్శి ప్రభుత్వ పాఠశాలల్లో ఈ పథకం ప్రారంభం సజావుగా జరిగేలా అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రతి నియోజకవర్గంలో అల్పాహారం పథకం ప్రారంభానికి ఒక పాఠశాలను గుర్తించాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు.

PN

**JAVDEKAR***:* తెలంగాణ శాసన సభ ఎన్నికల్లో బిజేపి విజయం సాధిస్తుందని BJP Telangana ఎన్నికల In-Charge మాజీ కేంద్ర మంత్రి Prakash Javadekar విశ్వాసం వ్యక్తం చేశారు. హైదరాబాద్ లో విలేఖరులతో మాట్లాడుతూ ఆయన బిజెపికి brs కి ఎటువంటి పొత్తు లేదన్న విషయం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వ్యాఖ్యలతో స్పష్టమైందని అన్నారు కాంగ్రెస్ బీఆర్ఎస్ అంతకుముందు కలిసి ఎన్నికలలో పోటీ చేశాయని అంటూ కాంగ్రెస్ పాలనలో ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు కేంద్ర మంత్రిగా ఉన్నారని అనేకమంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీకి చెందినవారు బి.ఆర్.ఎస్ లో చేరారని గుర్తు చేశారు భారతీయ జనతా పార్టీ తెలంగాణ ప్రజల కోసం పోరాడేందుకు కట్టుబడి ఉందని రానున్న ఎన్నికల్లో విజయం సాధిస్తుందని ఆయన చెప్పారు.

PN

**S B I:** కస్టమర్లకు బ్యాంకింగ్ సేవలను మరింత తేలికగా అందుబాటులోకి తెచ్చేందుకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఈరోజు మొబైల్ హ్యాండ్ హెల్డ్ డివైస్ను ప్రవేశపెట్టింది ఈ పరికరం ద్వారా నగదు విత్ డ్రాయల్ డిపాజిట్, నిధుల బదిలీ బ్యాలెన్స్ ఎంక్వయిరీ మినీ స్టేట్మెంట్ మొదలైనవి కస్టమర్ల ఇంటి వద్దనే చేసుకోవచ్చు దీని వల్ల బ్యాంకు శాఖలకు వచ్చేందుకు లేదా కస్టమర్ సర్వీస్ పాయింట్లకు వచ్చేందుకు ఆరోగ్యపరమైన కారణాలతో ఆటంకం ఎదుర్కొనే వినియోగదారులకు ప్రధానంగా సౌకర్యం కలగనుంది వయో వృద్ధులు దివ్యాంగులకు కూడా ఈ పరికరం బ్యాంకింగ్ సేవలను తేలికగా అందుబాటులోకి తీసుకొస్తుంది.

**NSD**

**W E A T H E R:** రాష్ట్రంలో రానున్న 24 గంటల్లో అక్కడక్కడా తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు, ఉరుములతో కూడిన జల్లులు పడతాయని వాతావరణ శాఖ తెలియచేసింది. హైదరాబాద్ లో ఈ రోజు తన రోజువారీ నివేదికలో రేపటి నుంచి ఈ నెల 10 వ తేదీ వరకు పొడి వాతావరణం నెలకొంటుందని కూడా వాతావరణ శాఖ తెలిపింది. నైరుతి రుతు పవనాలు తెలంగాణలో బలహీనంగా ఉన్నాయి.

PN

**WARANGAL:** ఐటీ , పురపాలక శాఖ మంత్రి కే తారకరామారావు ఎల్లుండి వరంగల్ జిల్లాలో

పర్యటించనున్నారు.   వరంగల్ జిల్లాలో పలు అభివృద్ధి పనులు      ,   శంకుస్థాపన కార్యక్రమాల్లో ఆయన పాల్గొననున్నారు. మంత్రి కే తారకరామారావు పర్యటన నేపథ్యంలో వరంగల్ తూర్పు       నియోజకవర్గంలోని ఖిలా వరంగల్ వాకింగ్ గ్రౌండ్ లో  సంక్షేమ సభ నిర్వహించనున్నారు.

PTC, WGL

SIRCILLA: కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు, రాజన్న సిరిసిల్ల జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో ఓటరు తుది జాబితా ప్రచురించినట్లు అదనపు కలెక్టర్, జిల్లా డిప్యూటీ ఎన్నికల అధికారి ఎన్ ఖీమ్యా నాయక్ ఈరోజు తెలిపారు.  ఈ రోజు విడుదల చేసిన తుది ఓటరు జాబితా ప్రకారం రాజన్న సిరిసిల్ల జిల్లాలో మొత్తం 4,58,958 మంది ఓటర్లు ఉన్నారు. సిరిసిల్ల నియోజకవర్గంలో 2 ,40,798 మంది, వేములవాడ నియోజకవర్గంలో 2 ,18,160 మంది ఓటర్లు ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. వీరితో పాటు రెండు నియోజకవర్గాలలో కలిపి మొత్తం 158 మంది సర్వీస్ ఓటర్లు ఉన్నట్లు తెలిపారు. ఈ జాబితాను కలెక్టరేట్, రెవెన్యూ డివిజనల్ అధికారి, తహసీల్ కార్యాలయాలతో పాటు అన్ని పోలింగ్ కేంద్రాలలో ప్రజల పరిశీలనార్థం అందుబాటులో ఉంచుతామని తెలిపారు. అలాగే అన్ని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలకు ఓటరు జాబితా కాపీని అందజేస్తామని చెప్పారు. జిల్లాలో ఇంకా ఎవరైనా అక్టోబర్ 1 ,2023 నాటికి 18 సంవత్సరాలు నిండి ఓటరు జాబితాలో పేర్లు లేకుంటే వెంటనే ఓటరుగా నమోదు చేసుకోవాలని  అదనపు కలెక్టర్, జిల్లా డిప్యూటీ ఎన్నికల అధికారి ఎన్ ఖీమ్యా నాయక్ తెలిపారు. నామినేషన్ల స్వీకరణ ముగింపు నాటికి ఓటరుగా నమోదు కావాలన్నారు.

**PTC, RSCL**

**PEDDAPALLI:** పెద్దపల్లి జిల్లాలో తుది ఓటర్ల జాబితా విడుదల చేశామని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఒక ప్రకటనలో తెలిపారు. పెద్దపల్లి జిల్లాలో మంథని , రామగుండం, పెద్దపల్లి అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో తుది ఓటరు జాబితా విడుదల చేశామని, జిల్లా వ్యాప్తంగా 3 లక్షల 45 వేల 829 మంది పురుషులు, 3 లక్షల 48 వేల 729 మంది మహిళలు, 54 ఇతర జెండర్, మొత్తం 6 లక్షల 94 వేల 612 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. పెద్దపల్లి, రామగుండం, మంథని నియోజకవర్గల పరిధిలో ఓటర్ల సంఖ్యను కూడా వెల్లడించారు.

**PTC, KRM**

**BATUKAMMA:** రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రజా పరిషత్ చైర్పర్సన్ న్యాలకొండా అరుణా  జిల్లా  సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో మహిళలకు బతుకమ్మ చీరలు పంపిణీ కార్యక్రమాన్ని స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలిసి  లాంఛనంగా ప్రారంభించారు. మహిళలకు చీరలు పంపిణీ చేశారు.

బతుకమ్మ, దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ చీరల పంపిణీ తో సిరిసిల్ల లోని పవర్ లూమ్ నేత కార్మికుల కుటుంబాలకు నిరంతరం ఉపాధి లభించింది ఆర్థికంగా బాగుపడ్డాయన్నారు. న్యూట్రిషన్ ,కేసీఆర్ కిట్ , గృహలక్ష్మి వంటి అనేక కార్యక్రమాలను మహిళల పేరుతోనే ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు.

PTC, RSCL

**MANCHERIAL:** మంచిర్యాల నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు స్థానిక ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు భూమి పూజలు, శంఖు స్థాపనలు చేశారు..నస్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డులో 6 కోట్ల 30 లక్షల నిధులతో చేపట్టిన సీసీ రోడ్లు ,పార్క్ ను ఎమ్మెల్యే దివాకర్ రావు ప్రారంభించారు.

**PTC, MNCL**

**NAIGONDA:** మునుగోడు ఉప ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తున్నరని విద్యుత్ శాఖ మంత్రి జగదీష్ రెడ్డి అన్నారు... నల్లగొండ జిల్లా మునుగోడు నియోజకవర్గంలో చండూరు కేంద్రంగా ఐదు మండలాలతో ఏర్పాటు చేసిన ఆర్డీఓ కార్యాలయంను మంత్రి గుంటకండ్ల జగదీశ్ రెడ్డి స్థానిక ఎమ్మెల్యే కుసుకుంట్ల ప్రభాకర్ తో కలిసి ప్రారంభించారు... అలాగే చండూరు మండలం ఇడికుడ నుంచి నాంపల్లి మండలం ముష్టిపల్లి వరకు 56 కోట్లతో చేపట్టనున్న రోడ్డు విస్తరణ పనులకు చండూరు మండలం బంగారిగడ్డలో మంత్రి శంకుస్థాపన చేసారు.

PTC, NLG

**ALL INDIA RADIO : HYDERABAD**
**REGIONAL NEWS BULLETIN DATED 04th OCTOBER, 2023**
**SDP : BSR.** **PAGE NO: 01.**

## CABINET :

The Union Government has increased the LPG subsidy per cylinder by hundred rupees for the Ujjawala Yojana beneficiaries. Briefing the media in New Delhi today, Information and Broadcasting Minister Anurag Singh Thakur said LPG subsidy is raised from the current 200 rupees per cylinder to 300 rupees per cylinder for the beneficiaries under Pradhan Mantri Ujjwala Yojana. Thakur said, the Union Cabinet also approved Terms of Reference to Krishna Water Dispute Tribunal-II under Inter-State River Water Disputes Act, 1956 for its adjudication between Telangana and Andhra Pradesh. He said that the resolution of the dispute will open new avenues of growth in both States. He said the government has also approved an amendment to the Central Universities Act, 2009 for setting up of Sammakka Sarakka Central Tribal University in Telangana. Speaking on the